# యూనిట్ - 11: పాఠశాల మరియు సమూహం (సమాజం) యొక్క వనరుల నిర్వహణ

నోట్స్

**నిర్మాణం**


11.0 పరిచయం

11.1 అభ్యసనా లక్ష్యాలు

11.2 మానవ వనరులు

11.3 భౌతిక వనరులు

11.4 ఆర్థిక వనరులు

11.5 పాఠశాలల యొక్క నిధుల కొరకు ఆదాయ ఆర్థిక ఆధారం

11.5.1 ప్రభుత్వం (Government)

11.5.2 ఇతర ఏజెన్సీలు (యంత్రాంగములు)

11.5.3 స్థానిక సంస్థలు

11.5.4 దాతలు (లేదా) దానము

11.5.5 పొదుపు

11.5.6 పరీక్షల రుసుములు మరియు ఇతర రుసుములు

11.6 సారాంశం

11.7 సంప్రదింపు గ్రంథాలు

11.8 అభ్యసన కృత్యాలు


## 11.0 పరిచయం

నిర్వహణ యొక్క అంశాలు (భాగాలు) మరియు నియమాల గురించి మనం 10వ యూనిట్ (అధ్యాయము)లో తెలుసుకున్నాము, (నిర్వాహణ అంశాలు అనగా ప్రణాళిక, బడ్జెట్, వ్యవస్థీకరణ, దర్శకత్వ, నియంత్రణ, సమన్వయం, నిర్ణయాలు తీసుకొనేవిధానం). ఒక పాఠశాల కార్యక్రమాలు అయిన బోధన మరియు వ్యవస్థీకరణ యొక్క ఇతర పాఠశాల క్రియలు జరిపేందుకు సమర్ధవంతమైన నిర్వహణ మాత్రమే కాకుండ సరియైన బడ్జెట్ అవసరము అని మనందరికి తెలుసు. నిధులను సమర్ధవంతంగా ఉపయోగించుకున్నప్పుడు కోరుకున్న ఫలితాలను సాధించగలం.

ఈ అంశానికి సంబంధించి రెండు ముఖ్యమైన పరిశీలనలు

1. వనరులను తయారుచేయాలనే ఆలోచన

2. తగినన్ని మరియు సమయానికి అంది వచ్చే నిధులు.

సమయానికి లభించే తగినన్ని నిధుల లభ్యత భరోసా కోసం మాత్రమే. ఆర్థిక వనరులు ఖచ్చితంగా తగినన్ని లభించాలి. ఇప్పుడు మనం పాఠశాల మరియు సమూహం (సమాజం) నిర్వహణకు మరియు పాఠశాల కార్యకలాపాలు జరపడానికి అవసరమయ్యే ఆదాయ వనరుల గురించి చర్చిద్దాం.

## 11.1 అభ్యసనా లక్ష్యాలు

మీరు ఈ అధ్యాయం చదివిన తరువాత ఈ క్రింది విషయాల గురించి నేర్చుకుంటారు.

- పాఠశాల నిర్వహణ కొరకు అవసరమైన వివిధ రకాల వనరులు అయిన మానవ వనరులు, భౌతిక వనరులు, ఆర్థిక వనరులు మధ్య భేదాలను గుర్తిస్తారు.
- పాఠశాల నిర్వహణ కొరకు అవసరమైన ఆదాయ ఆర్థిక వనరులను ఈ క్రింది విధాలుగా వర్గీకరించవచ్చును.

  (ఎ) ప్రభుత్వం

  (బి) ఇతర ఏజెన్సీలు

  (సి) స్థానిక సంస్థలు

  (డి) స్వచ్ఛంద సంస్థలు

  (ఇ) దాతలు (లేదా) విరాళాలు

  (ఎఫ్) పొదుపులు

  (జి) పరీక్షా రుసుములు మరియు

  (హెచ్) ఇతర రుసుములు

- వివిధ రకాల పాఠశాల యాజమాన్యాలు అయిన ప్రభుత్వ, ప్రభుత్వ సహాయం పొందేవి, ప్రభుత్వ సహాయం పొందనివి (ప్రైవేట్) పాఠశాలల యొక్క ఆదాయ వనరుల తులనాత్మక విశ్లేషణ.
- పాఠశాల అభివృద్ధి, పాఠశాల అభివృద్ధి కొరకు నిధుల సేకరణ మరియు వనరుల నిర్వహణలో సమూహం (సమాజం) యొక్క పాత్ర వివరణ.

## 11.2 మానవ వనరులు

గ్రామాలలోని రైతులు పంటలు పండించే విధానం గురించి కాసేపు ఆలోచించండి. ఆ రైతులే నిజమైన మానవ వనరులు. ఎందుకంటే వారే నేలపై పంటలను పండించి నేలను ఉత్పత్తిదారునిగా మార్చారు.

(ఎ) నేలను దున్ని దానిలో పంటను పండించడానికి అనువుగా తయారుచేయడం.

(బి) కలుపుతీయుట

(సి) విత్తనాలు విత్తుట

(డి) నీరుపెట్టడం

(ఇ) ఎరువులు వేయడం

(ఎఫ్) పంటలకు చీడ, పీడలు సోకకుండా ఉండటానికి పంటపై కీటకనాశనిలను పిచికారిచేయడం

(జి) పంటను సాగు చేయడం

(హెచ్) వచ్చిన పంటను నిల్వచేయడం

పైన పేర్కొన్న అన్ని పనులలో మనిషి యొక్క కృషి చాలా అవసరం. పంటను పండించడానికి అవసరమైన జ్ఞానం, కుటుంబ కార్మికుల నిర్వహణ లేదా ఒకవేళ కౌలు రైతు అయితే బాడుగకు వచ్చే కార్మికుల నిర్వహణ, విత్తనాలు, ఎరువులు, కీటకనాశని మొదలైన వాటిని కొనడానికి నిధులను సమకూర్చుకోవడం, నీటి నిర్వహణ, పంటలను పెంచడానికి వ్యవసాయ యంత్రాలను సిద్ధం చేసుకోవడం, దిగుబడి సరిగా రాకపోయినా దానివల్ల కలిగే నష్టాన్ని కూడా రైతే భరిస్తాడు. పంటలను పండించడానికి ఈ రకమైన నైపుణ్యాలను, జ్ఞానాన్ని కలిగిన వ్యక్తులనే మానవ వనరులు అంటారు. కొన్ని తప్పుడు నిర్ణయాలు, ఆలస్యం మొదలైన కారణాల వలన ఒక్కోసారి రైతులు ఆర్థికంగా చాలా కోల్పోతున్నారు. ఇందులో ప్రకృతిది చాలా ముఖ్యమైన పాత్ర. ఇది మానవుని నియంత్రణలో లేని ఒక ముఖ్యమైన అంశము. ఏది ఏమైనప్పటికీ దేశానికి లేదా సమాజానికి లేదా సమూహానికి సిరిసంపదలను సమకూర్చేది, అందించేది మానవ వనరులే అనేది మన ఆలోచన కావాలి. ఇదే అంశాన్ని మనం పాఠశాలలకు కూడా వర్తింప చేయవచ్చును. ఎలా అంటే! ఇక్కడ యాజమాన్యాలు మరియు ఉపాధ్యాయులు కలిసి మానవ సామర్థ్యాలను ఉపయోగించి ముడిసరుకుగా ఉన్న విద్యార్థులను విద్యావంతులను చేసి వారి జీవనాన్ని కొనసాగించడానికి, వారి కుటుంబ సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి అవసరమైన సామర్థ్యాలను అందిస్తున్నారు. అదే సమయంలో వారిని దేశ ఆదాయంలో కూడా భాగస్వాములను చేస్తున్నారు. కానీ ఇక్కడ విద్యార్థులకు శిక్షణ ఇచ్చే విషయంలో ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రమాదము కానీ ఇబ్బంది కానీ లేదు ఎందుకంటే వారికి ప్రతినెల జీతాలను

నోట్స్

చెల్లిస్తారు. ఉపాధ్యాయులకు జీతాలను చెల్లిస్తున్నారు కాబట్టి వారిని రైతులతో పోల్చలేము. పంట దిగుబడి సరిగా రానప్పుడు రైతులు వారి పెట్టుబడులను సైతం కోల్పోతున్నారు. కానీ ఉపాధ్యాయుల విషయంలో అలా జరగడంలేదు.

"మానవ వనరులు ఆదాయాన్ని సృష్టిస్తాయి" అనే అంశాన్ని మరింత అర్థవంతంగా అర్థం చేసుకోవడానికి వేరే ఇతర వ్యక్తులను ఉదాహరణగా తీసుకుని వివరించగలరా? ఆలోచించండి? ఇక్కడ మీకొక అవకాశం, ఉదాహరణ ఇవ్వబడ్డాయి. ఒకటి మీకోసం నింపి ఇవ్వబడింది.

1. దుకాణదారుడు (మిఠాయి దుకాణదారుడు)

2. ..........................................................................................

3. ..........................................................................................

4. ..........................................................................................

5. ..........................................................................................

## 11.3 భౌతిక వనరులు

భూమి, విత్తనాలు, నీరు, వ్యవసాయ యంత్రాలు, ఎద్దులు, ట్రాక్టర్, ఎరువులు, కీటకనాశనులు మొదలైనవి లేకుండా రైతులు వ్యవసాయం చేయగలరా? రైతులు పంటలను పండించడానికి ఇవన్ని భౌతిక వనరులకు ఉదాహరణలు ఆర్థికవేత్తలు భౌతిక వనరులను పంటలను పండించడానికి "పెట్టుబడి"గా పిలుస్తారు. ఇదే విషయాన్ని వస్తువులను మరియు సేవలను ఉత్పత్తి చేయడానికి అనువదించుకోవచ్చు. ఇక్కడ మనం ఒక విషయాన్ని గమనించాలి. మానవ వనరులు క్రియాత్మకంగా ఉండి మరింతగా సరుకుల (వస్తువులు)ను, సేవలను సృష్టిస్తున్నాయి. వస్తువులను మరియు సేవలను ఉత్పత్తి చేయడానికి ఏవైని కొన్ని భౌతిక వనరులను మీరు తెలియజేయగలరా? ఇక్కడ వస్తువులు "మరియు సేవలు" సంబంధించిన కొన్ని ఉదాహరణలు ఇవ్వబడినాయి. వాటికి సంబంధించి భౌతిక వనరుల ఉదాహరణలను తెలియజేయండి.

సేవలు మరియు వస్తువుల యొక్క ఉదాహరణలు అవసరమైన భౌతిక వనరులు

1. విద్యుత్

2. మంగళి వ్యక్తి అందించే క్షౌర సేవలు

3. ఉపాధ్యాయుని సేవలు

4. పుస్తక ప్రచురణ

5. ఎరువులు

## 11.4 ఆర్థిక వనరులు

అన్నిరకాల వస్తువులు మరియు సేవలు తరువాత డబ్బు money (ద్రవ్యం) రూపంలోనికి మారతాయి. వీటినే మనం "ఆర్థిక వనరులుగా" నిర్వచించవచ్చు. ఆర్థికవ్యవస్థ గురించి మీరు తెలుసుకోవాలి. అన్ని రకాల వస్తువులు మరియు సేవలు వ్యక్తుల యొక్క వ్యక్తిగత అవసరాల కోసం కాని లేదా మార్కెట్‌లో అమ్మకానికి తీసుకొనబడతాయి. ఈ వస్తువులను మరియు సేవలను మార్కెట్‌లో అమ్మి వాటినుండి డబ్బును తిరిగి పొందడం జరుగుతుంది. ఈ రకంగా అమ్మబడిన వస్తువులు మరియు సేవలు డబ్బు రూపంలోనికి మారతాయి. వీటినే మనం ఆర్థిక వనరులుగా పరిగణిస్తాయి. అవసరాలు తీరిన తరువాత అధిక మొత్తంలో మిగిలియున్న వస్తువులు, మరియు సేవలు అధిక రాబడిన అందిస్తాయి. దీనివలన దేశం యొక్క ఆదాయ వనరులు అధిక మొత్తంలో పెరుగుతాయని మనం చెప్పవచ్చు. మనం ఎందుకు ఎక్కువ మొత్తంలో వస్తువులను మరియు సేవలను సృష్టించాలి అంటే, ఈ అధిక మొత్తంలో ఉన్న వస్తువులను మరియు సేవలను మార్కెట్‌లో అమ్మి వాటినుండి ఎక్కువ మొత్తంలో దేశానికి రాబడిని పెంచవచ్చు. అధిక మొత్తంలో రాబడి రావడం వలన దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. ఇలా ఆర్థిక వ్యవస్థ బలపడటం వలన మనం ఇంకా ఆర్థిక వనరులను పెంచుకోవచ్చు. అభివృద్ధి చేయవచ్చు. ఎప్పుడైతే దేశము ఎక్కువ మొత్తంలో సంపదను సృష్టించుకుంటుందే, అప్పుడు ఆ దేశం ఉన్నతస్థాయికి చేరుకుంటుంది. తక్కువ మొత్తంలో సంపద ఉన్నప్పుడు ఆ దేశం తక్కువ ఉన్నతస్థాయిని కలిగియుంటుంది. దేశము ఈ విధంగా ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడు, దేశంలో ఎక్కువ మొత్తంలో విద్యాసంస్థలను స్థాపించి, వాటన్నింటికి ఎక్కువ మొత్తంలో భౌతిక వనరులను ఏర్పాటు చేసుకోవచ్చు. అంతేకాకుండా అధిక మొత్తంలో ఉపాధ్యాయులను కూడా నియమించుకోవచ్చు.

ఎక్కువ అభివృద్ధి చెందిన దేశాలు, తక్కువ అభివృద్ధి చెందిన దేశాల మధ్య తేడాను మీరు అర్థం చేసుకొనే ఉంటారు. ఏ దేశాల ఎక్కువగా అభివృద్ధి చెందినవి, ఏ దేశాలు తక్కువగా అభివృద్ధి చెందినవి అని మీరు భావిస్తున్నారో ఆ దేశాల పేర్లు మీరు చెప్పగలరా? ఈ రెండు వర్గాల మధ్యలో మనం ఇంకొక వర్గంను కూడా చేర్చవచ్చును. అదే అభివృద్ధి చెందుతూ ఉన్న దేశాలు. ఇక్కడ మనం చర్చించాల్సిన అంశం ఏమిటంటే

(ఎ) అభివృద్ధి చెందిన

(బి) అభివృద్ధి చెందుతున్న

(సి) తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు

ఇక్కడ మనకు ఈ మూడు వర్గాలకు చెందిన దేశాల పేర్లు ఉన్నాయి. మీరు ఈ పట్టికకు ఇంకా కొన్ని దేశాల పేర్లను తప్పకుండా జతచేయండి. UNO (యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్) క్రింద ఉన్న UNDP (యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) అనే సంస్థ ఆయా దేశాల తలసరి ఆదాయం, అక్షరాస్యత శాతం, లింగ సమానత్వ సూచి అనే అంశాల ఆధారంగా ర్యాంకింగ్ ఇవ్వడం

జరిగింది. 2011 మానవ వనరుల అభివృద్ధి నివేదిక ఆధారంగా యూ.ఎన్.డి.పి. (UNDP) వివిధ దేశాలకు ర్యాంకింగ్ కేటాయించింది. దేశం యొక్క ర్యాక్ బ్రాకెట్లో సూచించబడింది.

| అభివృద్ధి చెందిన దేశాలు / ఆర్థిక వ్యవస్థలు | అభివృద్ధి చెందుతున్న దేశాలు / ఆర్థిక వ్యవస్థలు | తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు / ఆర్థిక వ్యవస్థలు |
|---|---|---|
| 1 | 2 | 3 |
| కెనడ(6) | బ్రెజిల్ (84) | సూడాన్ (169) |
| ఫ్రాన్స్ (20) | భారతదేశం(134) | లిబిరియా (182) |
| | | |
| | | |
| | | |
| | | |

**మూలం :** మానవ అభివృద్ధి నివేదిక – యూ.ఎన్.డి.పి.(UNDP) 2011.

**గమనిక :** ర్యాంకింగ్ పద్ధతి అవరోహణ క్రమంలో ఉంది. ఉదాహరణకు కెనడాకు 6వ ర్యాంక్, ఫ్రాన్స్‌కు 20వ ర్యాంక్ ఇవ్వబడింది. దీని అర్థం ఏమిటంటే కెనడా మరియు ఫ్రాన్స్‌దేశాలు ఎక్కువ తలసరి ఆదాయం, ఎక్కువ అక్షరాస్యత శాతం, మరియు ఎక్కువ లింగ సమానత్వమును కలిగియున్నాయి. లిబిరియాతో పోల్చి చూచినప్పుడు ఇది అర్థం అవుతుంది. కెనడా దేశానికి ఫ్రాన్స్ దేశం కంటే మంచి ర్యాంక్ ఇవ్వబడింది.

### కృత్యము – 1

1. క్రింద ఇవ్వబడిన దేశాల యొక్క సమాచారాన్ని "మానవ అభివృద్ధి విషయ సూచిక నుండి సేకరించండి. ఈ నివేదిక యూ.ఎన్.డి.పి. (UNDP) హోమ్ పేజి వెబ్‌సైట్‌లో ఉంది. ఈ వెబ్‌సైట్ అడ్రస్ ఈ అధ్యాయం చివరలో ఇవ్వబడింది.

   1. జర్మని 2. రష్యా 3. అర్జెంటీనా 4. చైనా 5. దక్షిణాఫ్రికా

2. పైన ఇవ్వబడిన దేశాలను మీరు ఏ వర్గములో చేర్చాలి అనుకుంటున్నారు.

   (ఎ) అభివృద్ధి చెందిన దేశాలు

   (బి) అభివృద్ధి చెందుతున్న దేశాలు

   (సి) తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు

## 11.5 పాఠశాలల యొక్క నిధుల కొరకు ఆదాయ ఆర్థిక ఆధారం

### 11.5.1 ప్రభుత్వము :

ఒక దేశంలో ప్రధాన ఆర్థిక వనరులు ప్రభుత్వం నుండే రావడం జరుగుతుంది. మీరు వేటిని ప్రభుత్వములుగా భావించాలంటే అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. కేంద్ర ప్రభుత్వము
2. రాష్ట్ర ప్రభుత్వము
3. స్థానిక సంస్థలు (స్థానిక స్వీయ ప్రభుత్వాలు)

భారతదేశంలో సమాఖ్య వ్యవస్థ ఉంది. దీని అర్థం భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం ఉంటుంది. మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అలానే ఉంటాయి. భారత రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం కేంద్రప్రభుత్వం కొన్ని పన్నుల రూపంలో ఆదాయం పొందుతుంది. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన మిగులు లాభాలను బాహ్య అవసరాల కార్యాచరణలకు ఉపయోగిస్తారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా భారత రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఆదాయాన్ని సృష్టించుకుంటాయి. ఒకవేళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయాలను కనుక మనం కలిపితే, దానిని మనం ప్రభుత్వ ఆదాయంగా చెపుతాము లేదా పరిగణిస్తాము. ఈ అధ్యాయంలో స్థానిక సంస్థలను ప్రత్యేక వర్గంగా వివరించడం జరిగింది. కానీ స్థానిక సంస్థలు కూడా రాష్ట్ర ప్రభుత్వంలో భాగంగానే భావించాలి. కానీ వాటి క్రియాత్మక స్వభావం ప్రకారం ఇవి సమాజానికి సేవలు అందిస్తున్నాయి. అందుకే వీటిని ప్రత్యేక వర్గంగా చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని ఈ భాగంలోనే తరువాత వివరించడం జరిగింది.

భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం విద్య ఉమ్మడి జాబితాలో ఒక రూపం లేకుండా ప్రస్తుతం ఉండటాన్ని మనం గమనించవచ్చా. దీని అర్థం ఏమిటంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను తయారుచేసి విద్య సేవలను, విద్య సంస్థలను నియంత్రించాలి. ఈ విద్యాసంస్థలను నడిపించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను సమకూర్చాలి. ప్రభుత్వ విద్యాసంస్థలకు ప్రభుత్వాలే నిధులను సమకూర్చి వాటిని నియంత్రించాలి. మరియు ప్రభుత్వ సహాయంతో నడిపే విద్యాసంస్థలకు ప్రభుత్వాలు ప్రభుత్వ సహాయ నియమాల ప్రకారం సహాయం చేయాలి. ఈ రోజుల్లో పెద్ద సంఖ్యలో పాఠశాలలను, కళాశాలలను స్వంత పెట్టుబడులతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. వీటినే స్వీయ పెట్టుబడి విద్యాసంస్థలు అంటారు. ఈ విద్యా సంస్థలనే ప్రైవేట్ విద్యాసంస్థలు లేదా ప్రభుత్వం సహాయం చేయని విద్యాసంస్థలుగా పరిగణించడం జరుగుతుంది. ఈ విద్యాసంస్థలు ప్రైవేట్ సంస్థలు / వ్యవస్థలు / ట్రస్టులు / సొసైటీలు / వ్యాపార ఇళ్లు చేత స్థాపించబడతాయి. ఇలాంటి విద్యాసంస్థల ఏర్పాటును ప్రభుత్వం ఎందుకు ప్రోత్సాహిస్తుందని మీరు అనుకుంటున్నారు"?

నోట్స్

### 11.5.2 ఇతర ఏజెన్సీలు

భారతదేశంలో విద్యా విస్తరణ జరుగుతోంది. పట్టణాలలో మరియు నగరాలలో పెద్ద మొత్తంలో విద్యా అవసరాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు (కేంద్ర మరియు రాష్ట్ర) ఒంటరిగా ఈ అవసరాలను తీర్చలేవు మరియు సౌకర్యాలను కల్పించలేవు. భారతదేశం చాలా పెద్ద దేశం. దేశంలోని ప్రతి సందులో, మూలలో ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి వాటిద్వారా ప్రాథమిక విద్యను అందించేలా ఆలోచించాలి. 1 ఏప్రియల్ 2010 నుండి భారతదేశంలో "విద్యాహక్కు చట్టం" (2009) అమలులోనికి రావడం జరిగింది. 6 నుండి 14 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న పిల్లలందరికి విశ్వవ్యాప్తంగా ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను (శిక్షణను) అందించడం జరుగుతుంది. 1 నుండి 8 తరగతుల వరకు విద్యను అందించడం కోసం పాఠశాల భవనాలను నిర్మించడం కోసం భూమి అవసరం, అదేవిధంగా ఉపాధ్యాయులను నియమించాలి. ఇంకా ఇతర సౌకర్యాలను కల్పించాలి. ప్రభుత్వాలు ఒంటరిగా పెద్ద మొత్తంలో అవసరమైన ఈ నిధులను సమకూర్చలేవు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వాలు ఇతర ఏజెన్సీల నుండి నిధులను సమకూర్చుకోవడం కోసం ప్రయత్నిస్తున్నాయి. ఇటీవల సంవత్సరాలలో ప్రైవేట్ సంస్థలు / వ్యవస్థలు/ ట్రస్టులు / సొసైటీలు వ్యాపార సంస్థలు/గృహాలు మరియు ఇతర బాహ్య ఏజెన్సీలు అయిన ప్రపంచ బ్యాంక్, ఇవన్నీ దేశంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను అందించడానికి సహాయం చేస్తున్నాయి. పాఠశాల భవనాలను నిర్మించడానికి, సౌకర్యాలు కల్పించడానికి, ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడానికి, పుస్తకాలకు మొదలయిన అన్ని అవసరాలు తీర్చడానికి ఈ ఏజెన్సీలు నిధులను అందిస్తున్నాయి.

**కృత్యము - 2**

1. మీరు ఒకే ఉపాధ్యాయుడు / ఉపాధ్యాయురాలు మీ పాఠశాల ఏరకమైన యాజమాన్యం క్రింద ఉంది.

   . ప్రభుత్వ యాజమాన్యం

   . ప్రభుత్వ సహాయం పొందే యాజమాన్యం

   . ప్రభుత్వ సహాయం పొందని - ప్రైవేట్ యాజమాన్యం

2. మీ పాఠశాలకు అందుతున్న నిధుల యొక్క అధారాలను కనిపెట్టండి?

   బడ్జెట్ ఆధారంగా విభజించి ఏ వర్గానికి చెందుతుంది తెలియ జేయండి?

### 11.5.3 స్థానిక సంస్థలు

1. పురపాలక బోర్డులు / సంఘాలు పట్టణ / నగర ప్రాంతాలలో
2. జిల్లా బోర్డులు / పరిషత్‌లు గ్రామీణ ప్రాంతాలలో
3. గ్రామ పంచాయితీలు గ్రామాలలో అనే భాగాలుగా ఉన్నాయి.





ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రభుత్వాలు మూడు వరుసలో ఉన్నాయి. కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాస్థాయిలో పురపాలక బోర్డు / సంఘములు (ఇది జిల్లా కేంద్రానికే పరిమితం) గ్రామీణ ప్రాంతాలకు జిల్లా బోర్డు / పరిషత్‌లు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలు బ్లాకులను / తాలూకాలను కలిగియున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో గ్రామ పంచాయితీలు ఉన్నాయి. కానీ పంచాయితీలు / బ్లాకులు జిల్లా కలెక్టర్ చేత పరిపాలించబడతాయి. రాష్ట్రంలో పరిపాలన జిల్లాల వారిగా వాటి వివిధ పరిభాషల ఆధారంగా ఉంటుంది. పరిపాలన సులభంగా జరగడం కోసం జిల్లాలు ఉప భాగాలు విభజింపబడినాయి.

పురపాలక బోర్డులు / జిల్లా పరిషత్‌ను స్థానిక సంస్థలు అంటారు. ఈ స్థానిక సంస్థలు ప్రత్యేక కార్యచరణ బాధ్యతలను కలిగి ఉన్నాయి. ఉదాహరణకు నీరు, కరెంటు, రోడ్లు, విద్య, ఆరోగ్యం, ఆరోగ్యసేవలు మొదలయిన సేవలను సమకూర్చుతాయి. గ్రామాల అభివృద్ధి కొరకు, అభివృద్ధి కొరకు ఉన్న అన్ని నిధులను జిల్లా అధికారులకు బదిలీచేయడం జరుగుతుంది. ఇక్కడ నుండి బ్లాక్ అభివృద్ధి కార్యాలయానికి, ఇక్కడి నుండి బ్లాక్ సమితిలకు చివరిగా ఈ నిధులు గ్రామ పంచాయితీలకు బ్లాక్ సమితిల ద్వారా అందజేయబడతాయి. ఈ రకంగా అభివృద్ధి నిధుల వికేంద్రీకరణ జరుగుతుంది. ఈ నిధులను గ్రామ సంఘాలు జిల్లా నియంత్రణలో అభివృద్ధి కోసం ఉపయోగించుకోవడం జరుగుతుంది.

మీకు స్థానికంగా ఉన్న, స్థానిక సంస్థల చేత నడిపించబడుతున్న పాఠశాల యొక్క పూర్తి వివరాలను ఈ క్రింది విధంగా అధ్యయనం చేయండి.

| వ.సంఖ్య | పాఠశాల యొక్క వ్యయాలను చేస్తున్న ముఖ్యులు | ఆదాయ వనరులు |
|---|---|---|
| 1 | | |
| 2 | | |
| 3 | | |
| 4 | | |
| 5 | | |
| 6 | | |
| | మొత్తం: | |

## సమాజం నుండి స్వచ్ఛందంగా వచ్చే సహాయం

మంచి సామాజిక కార్యక్రమాలకు సమాజం నుండి స్వచ్ఛందంగా సహాయం చేసే ఒక మంచి ఆచారం భారతీయ సంప్రదాయంలో ఉంది.

నోట్స్

ధర్మశాలలు, పంచాయితీ ఇళ్ళు, మత ప్రదేశాలు (దేవాలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చిలు) పాఠశాలలు, ఆస్పత్రులు మొదలయినవి ఈ స్వచ్ఛంద సహాయాలు

1. భవనాలను నిర్మించడానికి ఉచితంగా కూలీలను అందించడం.
2. వస్తువుల రూపంలో సహాయం
3. డబ్బు
4. ఉచిత భూమి రూపాలలో ఉంటాయి.

ఈ రకమైన స్వచ్ఛంద సహాయాలు మీ ప్రాంతంలో మీరు కూడా గమనించే ఉంటారు. ఇది ఒక మంచి ఉదార అంశము మరియు ఈ సమాజం నాది, ఇది నా సొంతం అనే అర్థంని తెలియజేస్తుంది. ఇలాంటి స్వచ్ఛంద సహాయం చిన్నదే అయిన ఎక్కువమంది ఇలా చేయడం మంచి పరిణామము. ఒక మంచి కారణం కోసం చేయడం జరుగుతుంది. అదే సమయంలో మంచి ప్రాముఖ్యత కూడా ఉంటుంది.

## 11.5.4 దాతలు (లేదా) దానము

దానము అనేది ఒక "కార్పస్ నిధి". ఒక వ్యక్తి వ్యక్తిగతంగా కాని, కుటుంబం కాని ట్రస్ట్ కానీ లేదా సొసైటీ గానీ ఒక ప్రత్యేక ఉద్దేశంలో లేదా ఒక సాధారణ ఉద్దేశంలో ఇచ్చిన నిధి. ఇలా ఇచ్చిన దాని వెనుక ఒక మంచి సామాజిక కారణం ఉంటుంది. దీనినే స్వచ్ఛందంగా ఇవ్వడం / లేదా ధర్మం చేయడంగా చెప్పవచ్చు. భారతదేశంలోని విద్యాసంస్థలు, పాఠశాలలు ఇలా స్వచ్ఛందంగా నిధిని లేదా దానాన్ని పొందుతాయి. ఈవిధంగా పొందిన నిధి యొక్క వడ్డీని సంస్థలు, సంస్థల యొక్క ప్రత్యేకమైన ఉద్దేశాల కోసం ఖర్చు చేయడం జరుగుతుంది. ఉదాహరణకు ఇలా పొందిన నిధిని విద్యాసంస్థలు అర్హత కలిగిన విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇవ్వడానికి లేదా పాఠశాల యొక్క భవనాల నిర్వహణకు ఉపయోగించడం జరుగుతుంది. కానీ ఇప్పుడున్న పరిస్థితులలో స్వచ్ఛందంగా ఇవ్వడం లేదా ధర్మం చేయడం తగ్గిపోయింది. కుటుంబాలు స్వంతంగా ఇప్పుడు విద్యాసంస్థలు స్థాపించుకుంటున్నాయి.

## 11.5.5 పొదుపు (లు) :

కొన్ని ముఖ్యమైన ఉద్దేశాల కోసం ఖర్చు చేయగా మిగిలిన రాబడిని పొదుపు అంటారు. ఇప్పుడున్న పాఠశాల వ్యవస్థలో నిధుల మంజూరు సమయం ప్రకారం జరుగుతుంది. కానీ ఖర్చు మాత్రం ఏదైనా కృత్యము లేదా కార్యక్రమమును నిర్వహించినప్పుడు ఖర్చు చేయడం జరుగుతుంది. మంజూరు చేయబడిన నిధులను తపాలా కార్యాలయం లేదా బ్యాంక్‌లో వేయడం (డిపాజిట్) జరుగుతుంది. ఇలా డిపాజిట్ చేయబడిన నిధి మీద వచ్చే వడ్డీని పొదుపుగా లేదా మిగులు నిధిగా భావించి, విద్యాసంస్థల యొక్క (పాఠశాలల యొక్క) వివిధ వనరులను సమకూర్చుకోవడం కోసం

ఖర్చు చేయడం జరుగుతుంది. కానీ ఈ పొదుపు అనేది న్యాయబద్ధమైన, చట్టబద్ధమైన ఆదాయ వనరు. దీనిని రాబడికన్న ఖర్చు ఎక్కువగా ఉన్నప్పుడు ఆ లోటును భర్తీచేసుకోవడానికి ఉపయోగించుకోవాలి.

ప్రత్యేకంగా ప్రభుత్వ సహాయం పొందుతున్న లేదా స్వీయ – పెట్టుబడి / ప్రైవేట్ సంస్థలలో కూడా ఇలా జరుగుతుంది. పాఠశాలల యాజమాన్యలు ఖర్చుల కన్న ఎక్కువ మొత్తంలో మిగులు రాబడులను / పొదుపులును కలిగి ఉంటాయి. ఇలాంటి సంస్థలకు ఈ రకమైన ఆదాయం అధికంగా ఉంటుంది. పొదుపు లేదా అధిక రాబడి పాఠశాలల యొక్క బలమైన ఆర్థిక స్థితిని సూచిస్తాయి. ఈ నిధులు పాఠశాల యొక్క బలమైన ఆర్థిక స్థితిని సూచిస్తాయి. ఈ నిధులను పాఠశాల యొక్క అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగవచ్చు.

ఈ రోజుల్లో పాఠశాలకు నిధుల మంజురు/కేటాయింపు పాఠశాల భవనాల నిర్మాణం కోసం, ఇతర పౌరసేవల కోసం ఇవ్వడం జరుగుతుంది. భవన నిర్మాణ పనులను పూర్తి చేయడం కోసం సమయం పడుతుంది. దీనివలన ఎప్పుడు కూడా అధిక రాబడికి లేదా పొదుపుకు అవకాశం ఉంటుంది.

## 11.5.6 పరీక్షా రుసుములు మరియు ఇతర రుసుములు

ప్రభుత్వం చేత నడిపించబడుతున్న ప్రాథమిక లేదా ప్రాథమికోన్నత పాఠశాలలో ఎలాంటి రుసుములు విద్యార్థుల నుండి స్వీకరించబడవు. కానీ ప్రభుత్వ సహాయం పొందుతున్న లేదా ప్రభుత్వ సహాయం పొందని / ప్రైవేట్ పాఠశాలను వివిధ రకాలుగా విద్యార్థుల నుండి రుసుములను వసూలు చేయడం జరుగుతుంది. ఈ రుసుములు క్రింది విధాలుగా ఉండవచ్చు.

(ఎ) ట్యూషన్ రుసుములు / ఫీజులు

(బి) పరీక్షా రుసుములు / ఫీజులు

(సి) కంప్యూటర్ ఫీజులు / రుసుములు

(డి) విద్యార్థుల నిధి మొదలైనవి.

ప్రభుత్వ సహాయం పొందే పాఠశాలల్లో ఈ రుసుములు ప్రభుత్వం సమయానుసారంగా నిర్ణయిస్తుంది. అలా నిర్ణయించిన ఫీజులను మాత్రమే విద్యార్థుల నుండి వసూలు చేయడం జరుగుతుంది. ఈ రుసుములు ప్రాథమిక స్థాయిలో తక్కువగా, ప్రాథమికోన్నత స్థాయిలో ఎక్కువగా ఉంటాయి. సెకండరీ మరియు ఉన్నత సెకండరి స్థాయిలలోని విద్యార్థులు విజ్ఞానశాస్త్ర రుసుములు మరియు ఒక్కోసారి అధికంగా ఉన్న సహపాఠ్య కార్యక్రమాలకు కూడా రుసుములు చెల్లించవలసి ఉంటుంది. పాఠశాల బడ్జెట్ పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలను నిర్వహించడానికి అవసరమయ్యే నిధులను భర్తీ చేయడానికి తయారు చేయబడుతుంది అనేది ఒక ఆలోచన. ప్రభుత్వ సహాయం పొందే పాఠశాలలకు నిధుల మంజూరు లోటు సూత్రం ఆధారంగా మంజూరు చేస్తారు. ఈ రుసుములు అన్ని సాధారణంగా ప్రభుత్వాల నియంత్రణలోనే ఉంటాయి. ప్రభుత్వ సహాయం పొందని పాఠశాలలు

నోట్స్

/ ప్రైవేట్ పాఠశాలల విషయంలో ఈ రుసుములు ఎప్పుడు ఎక్కువగానే ఉంటాయి. ఎందుకు ఇలా మరి? ఎందుకంటే ఈ పాఠశాలలకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం గాని నిధుల మంజూరు కానీ ఉండదు. ఈ పాఠశాలలు తమ యొక్క అన్ని ఖర్చులను ఈ రుసుముల ద్వారానే వసూలు చేయడం జరుగుతుంది. ఈ పాఠశాలలు విద్యార్థుల దగ్గర నుండి అదనపు వసూళ్ళను కూడా వసూలు చేస్తాయి. ఉదాహరణకు విద్యార్థి పాఠశాలలో తరగతిలో చేరినప్పుడు ప్రవేశ రుసుము కడతాడు. ఈ రకమైన వసూళ్ళు మొదటిసారి పాఠశాలలో చేరినప్పుడు గానీ లేదా ప్రాథమిక స్థాయి నుండి ప్రాథమికోన్నత స్థాయికి వెళ్ళినప్పుడు గానీ లేదా ప్రాథమికోన్నత స్థాయి నుండి సెకండరి స్థాయికి వెళ్ళినప్పుడు గానీ లేదా సెకండరీ స్థాయి నుండి ఉన్నత సెకండరీ స్థాయికి వెళ్ళినప్పుడు గానీ ఈ రుసుములు వసూళ్ళు చేయడం జరుగుతుంది. కొన్నిసార్లు పాఠశాల యాజమాన్యాలు పాఠశాల అభివృద్ధి రుసుములను సంవత్సరం ఆధారంగా వసూలు చేయడం జరుగుతుంది. పాఠశాల అభివృద్ధి రుసుములు పాఠశాలకు భౌతిక సౌకర్యాలు కల్పించడం కోసం అనగా అదనపు తరగతి గదులు, గ్రంథాలయ పుస్తకాల కొనుగోలు, విజ్ఞానశాస్త్ర ప్రయోగశాలలు, సామాగ్రి కొనుగోలు, కంప్యూటర్ సౌకర్యాలు, వ్యాయామ శాలలు, ఆటస్థలాలు, విద్యుదీకరణ కోసం, త్రాగునీటి అవసరాల కోసం, పాఠశాల ఆడిటోరియం మొదలయిన వసతులను కల్పించడం కోసం అనే నియమం క్రింద వసూలు చేస్తారు.

ప్రైవేట్ పాఠశాలకు అధిక మొత్తంలో ఆదాయం పిల్లల రుసుముల ద్వారానే రావడం జరుగుతుంది. ఈ రకమైన రాబడి కేవలం రోజువారీ ఖర్చుల కోసమే కాకుండా బోధన మరియు బోధనేతర సిబ్బంది యొక్క జీతభత్యాలను చెల్లించడానికి కూడా ఖర్చు చేయాలి. మరి ఎందుకు ఈ పాఠశాలలు ఎక్కువ సహపాఠ్య కార్యక్రమాలు నిర్వహించే స్వభావం కలిగినవిగా గుర్తింపు పొందుతున్న పాఠశాలతో పోల్చిచూచినప్పుడు ఈ విషయం స్పష్టంగా అర్థం అవుతుంది. ఎందుకంటే ఈ పాఠశాలలో పిల్లల తల్లిదండ్రులు అధిక మొత్తంలో రుసుములుగా చెల్లిస్తున్నారు. అందువలన జవాబుదారీతనం కూడా ఈ పాఠశాలలో అధికంగా ఉంటుంది.

తరచుగా నిర్వహించే తల్లిదండ్రుల – ఉపాధ్యాయుల సమావేశాలలో పాఠశాల అభివృద్ధి, కార్యక్రమాలు, విద్యార్థుల యొక్క పాండిత్య (Scholostic) సహ – పాండిత్య , సహ పాఠ్య కార్యక్రమాలు, మొదలయిన అంశాలను న్యాయబద్ధంగా చర్చించి వాటిపై నిర్ణయం తీసుకొనే అవకాశం కల్పించబడుతుంది. ఇది ఒక ఆరోగ్యవంతమైన, జవాబుదారీతనం వ్యవస్థ కలిగిన పాఠశాల మరియు సమాజం యొక్క సేవలు.

## 11.6 సారాంశం

ఈ అధ్యాయంలో పాఠశాలను నడిపించడానికి అవసరమైన, ముఖ్యమైన వివిధ రకాల వనరులు అయిన మానవ, ఆర్థిక, భౌతిక అంశాల గురించి అర్థం చేసుకున్నారు. ఆర్థిక వనరుల విషయంలో పాఠశాల యాజమాన్యాలు వివిధ రకాల ఆదాయ వనరులను ఎక్కడ నుండి వస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ వనరులు వివిధ రకాల ఏజెన్సీలు అయిన ప్రభుత్వం, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద విరాళాలు,

దాతలు మొదలైన వారి నుండి అందుతున్నాయి.

కొన్ని సమయాలలో పాఠశాలలో ఆదాయం, ఖర్చుల కన్నా ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో పాఠశాలలు పొదుపు పాటిస్తాయి. ఈ అధిక రాబడిని పాఠశాల యాజమాన్యాలు తపాలా కార్యాలయాలలో లేదా బ్యాంక్‌లో పెట్టడం జరుగుతుంది. ఇలా పెట్టడం వలన అధిక మొత్తంలో వచ్చిన వడ్డీని పాఠశాలల యొక్క అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగిస్తారు. సాధారణంగా ఈ రకమైన మిగులు రాబడులు ప్రభుత్వ సహాయం పొందే లేదా ప్రైవేటు సంస్థలు దాతల ద్వారా పొంది, అధిక రాబడి వనరులను సృష్టించుకుంటాయి. ఇంకా ఈ నిధులు స్వచ్ఛంద విరాళాలు, రుసుముల రూపంలో కూడా లభిస్తాయి. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వమే వివిధ స్థాయిలలో రుసుముల వసూళ్ళను, ఖర్చులను నియమనిబంధనల ప్రకారం నియంత్రిస్తుంటుంది. ఇదేవిధంగా ప్రభుత్వ సహాయం పొందే పాఠశాలల్లో కూడా జరుగుతుంది. కానీ ప్రైవేట్ పాఠశాలలు అధిక మొత్తంలో నిధులను రుసుముల వసూళ్ళ ద్వారానే రాబట్టడం జరుగుతుంది. ఇక్కడ ప్రధాన ఆదాయ వనరు రుసుముల వసూళ్ళు మాత్రమే. విద్యకు ప్రాచుర్యం కల్పించడంకోసం మరియు ప్రైవేట్ భాగస్వామ్యం పెంపొందించడం కోసం, విద్యా కార్యక్రమాలు వ్యాప్తి చేయడం కోసం ప్రభుత్వాలు సమ్మతితో కూడిన నియంత్రణను ప్రైవేట్ విద్యాసంస్థలకు కల్పించడం జరిగింది. సమాజం మంచి విద్య కోసం ముందుకు రావడానికి ఈ విధమైన ప్రోత్సాహకం ఇవ్వడం జరిగింది.

## 11.7 సంప్రదింపు గ్రంథాలు

యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (UNDP) యూ.ఎన్.డి.పి., మానవ అభివృద్ధి నివేదిక-2011, వెబ్ లింక్ http://hrd.undp.org/en/statistics/

## 11.8. అభ్యసన కృత్యాలు

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి!

1. స్థానిక సంస్థల చేత నడిపించబడుతున్న పాఠశాలల యొక్క బలాలను (Strengths) మరియు బలహీనతలను (Weakness) ఐదింటిని గుర్తించండి.

2. ప్రైవేట్ – ప్రభుత్వ సహాయం పొందని యాజమాన్య పాఠశాలల యొక్క పాఠశాల క్యాలెండర్‌పై చిన్న గమనిక (Short Note) ను తయారు చేయండి. అది ఏవిధంగా ప్రభుత్వ సహాయం పొందే (లేదా) ప్రభుత్వ యాజమాన్య పాఠశాలతో విభేదిస్తుంది? కేవలం ఐదు పాయింట్ల తేడాను మాత్రమే తెలియజేయండి?

3. ప్రస్తుతం మీరు పనిచేస్తున్న పాఠశాల సంపూర్ణ అభివృద్ధికి, క్లిష్టమైన మానవ వనరుల నిర్వహణ కొరకు ఏవిధమైన (ఎలాంటి) సూచనలు (ఐదు బలమైన మరియు ప్రయోగాత్మకమైన) మీరు చేస్తారు.

4. స్థానిక సమాజం ఏవిధంగా మీ యొక్క పాఠశాల వ్యవహారాలతో తన యొక్క సహాయ మరియు సహకారాలను అందించుచున్నదో ఒక జాబితాను తయారు చేయండి? సమాధానాన్ని తప్పకుండా ఒక సంక్షిప్త ప్రకటన ద్వారా బుల్లెట్ ఆకృతిలో అందించండి.

- "పాఠశాల బయట ఉన్న పిల్లలను" పాఠశాలకు హాజరు అయ్యే విధంగా ఇది సహాయం చేస్తుంది...............
- ..........................................................................................................
- ..........................................................................................................
- ..........................................................................................................

5. అభ్యసన వనరులను జాబితాను అందించండి! (ముద్రణ, దృశ్య, శ్రవణ మొదలైనవి). ఇది ఈ అధ్యాయానికి సరిపోయే అదనపు అభ్యసన వనరులను అందించే విధంగా చేయగలదు.